# ఘనంగా భక్తిశ్రద్ధలతో భోగ్ బండారో





గుండాల సాక్షి శ్రీ న్యూస్, మండల పరిధిలోని జగ్గు తండా గ్రామంలో భోగ్  బండారో కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాన్ పాడ్ సైదులు దర్గా ముజువారి ఉమామహేశ్వరి రాజు దంపతుల ఆధ్వర్యంలో వారి స్వగృహంలో  భోగ్ బండారో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా ముజువారి ఇస్లావత్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ శివయ్య, ఆంజనేయ స్వామి, హాథిరాం స్వామి ఆశీస్సులతో తండావాసులందరికీ మంచి జరగాలని ,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంట బాగుండాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అందులో భాగంగా ఈరోజు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. గ్రామ పెద్దలు ఇస్లావత్ గణపతి, జరపల కిషన్, స్వామి, పకీర ,చీనా, ఇస్లావత్ బాలి, దినేష్, పరాయిన తదితరులు పాల్గొన్నారు.